నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
శనివారం
31,మే, 2025

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

**కల్వకుర్తి,మే30,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యని పెంచుకొని మన ఊరి బడిని మనమే కాపాడుకుందాం అనే నినాదంతో గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద గ్రామ పెద్దలు,యువకులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచకపోతే ఇక్కడున్నటువంటి ఉపాధ్యాయులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడంతో పాటు పాఠశాలను కూడా వేరే పాఠశాలకు బదిలీ చేస్తారని గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి.మీ ఊరి పాఠశాల మీరే కాపాడుకోవాలి అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలను ఉపాధ్యాయ బృందం అభ్యర్థించడం జరిగింది.గ్రామ పెద్దల నుంచి పాఠశాల అభివృద్ధి కొరకు సలహాలు సూచనలు తీసుకోవడంతో పాటు,ఉపాధ్యాయులుగా తమ నుండి ఇంకా మెరుగైన విద్యని నాణ్యమైన విద్యని బోధిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు,గ్రామ పెద్దలకు ఉపాధ్యాయులు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, గ్రామ కార్యదర్శి గుత్తి కృష్ణ ,గ్రామ పెద్దలు లక్ష్మయ్య , పోలే శ్రీశైలం, రొడ్డ ప్రభాకర్, అశోక్, కాంపల్లి రాములు, నాని ఉపాధ్యాయులు




రామేశ్వరయ్య,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫామ్ అందజేసిన మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చత్రు నాయక్



**గరిడేపల్లి-నవభూమి:**మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చత్రు నాయక్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సరఫరా చేసిన ఉచిత ఏకరూప దుస్తులను ఈరోజు గరిడేపల్లి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక జత దుస్తులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి సైదులు బాల సైదిరెడ్డి చంద్రయ్య రవీందర్ రెడ్డి పాపయ్య ముత్యాలరావు లక్ష్మీనారాయణ నాగేశ్వరావు రమేషు మంగమ్మ నాగేశ్వరరావు సిఆర్పిలు రామకృష్ణ రాములు వెంకటేశ్వర్లు అశోకుడు కోటయ్య మొదలగువారు పాల్గొన్నారు.పాఠశాలలు తెరవక ముందే ఉచిత ఏకరూప దుస్తులు మరియు ఉచిత పాఠ్యపుస్తకాలు రావడం చాలా సంతోషకర విషయం అని అందరూ ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గరిడేపల్లి మండల సిపిఎం పార్టీ సమావేశం



**గరిడేపల్లి-నవభూమి:**గరిడేపల్లి మండల కమిటీ సమావేశం తుమ్మల సైదయ్య అధ్యక్షతన జరిగినది రంగాపురం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ దగ్గరికి వస్తున్న సకాలంలో రైతులకు రైతుబంధు వేయలేదని అన్నారు ఈ సంవత్సరం రుతుపవనాలు నెల రోజులు ముందుగానే రావటం మూలాన రైతులు వ్యవసాయానికి సన్నద్ధమవుతున్నారు కానీ ప్రభుత్వం యాసంగి కూడా రైతులందరికీ రైతుబంధు ఇవ్వలేదని ఈ వానా కాలమైన జూన్ 5వ తారీఖు నాటికి రైతుబంధువేసి రెండు లక్షల రుణమాఫీ కూడా చేయాలని యాకూబ్ డిమాండ్ చేశారు ర వృద్ధులకి వితంతువులకి కొత్త పెన్షన్ రాక గత ప్రభుత్వం సంవత్సరన్నర ఇవ్వలేదు ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సర అయింది టోటల్గా మూడు సంవత్సరాల నుంచి కొత్త పెన్షన్ లేక వితంతువులు వృద్ధులు అనేక ఇబ్బందులు అర్హులైన వాళ్లందరికీ పడుతున్నారని యాకూబ్ అన్నారు వెంటనే ప్రభుత్వం కొత్త పెన్షన్ శాంక్షన్ చేసి.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**గరిడేపల్లి-నవభూమి:** వెంటనే కొత్త పెన్షన్లు శాంక్షన్ చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇందిరమ్మ ఇల్లు కూడా పెండింగ్లో ఉన్నాయని గత పాలకులు చేసిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అర్హులైన పేద వాళ్ళందరికీ ఇందిరమ్మైండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి అర్జున్ ఏనాల సోమయ్య నంది పాటి మట్టయ్య మాజీ ఎంపీటీసీ సుశీల మాజీ సర్పంచ్ ఏమగానే వెంకటేశ్వర్లు మరో మాజీ ఎంపీటీసీ జుట్టుకొండ కలమ్మ బి శ్రీనివాస్ అంబటి బిక్షం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

### నకిలీ విత్తనాలు అమ్మితే కటిన చర్యలు తప్పవు

### కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి పూర్ణిమ

**కాటారం,మే 30 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని విత్తనాలు,పురుగు మందుల దుకాణాలలో శుక్రవారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా తనకీలు నిర్వహించారు.మండల కేంద్రం లోని లావణ్య ఫెర్టిలైజర్,రాజ రాజేశ్వర అగ్రిమాల్ లలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తో కలిసి మండల వ్యవసాయ శాఖ అధికారి పూర్ణిమ తనిఖీలు నిర్వహించి,నకిలీ విత్తనాలు అమ్మితే కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని,ఖరీఫ్ సీజన్ లో నకిలీ విత్తనాలు,మందులు,ఎరువులు అమ్మినట్లైతే కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి దుకాణ దారులను హెచ్చరించారు.ఎరువుల దుకాణాలలో ఉన్న నిల్వల రిజిస్టర్లను తనిఖీలు చేశారు.కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధి లోని ఐదు మండలాల్లో ఎరువుల దుకాణాల వ్యాపారులు విత్తనాలు కాని,ఎరువులు గాని,పురుగు మందులు గాని బ్లాక్ మార్కెట్ లో విక్రయించరాదని,ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులను విక్రయిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు దుకాణ యజమానులకు సూచించారు. ఎరువుల దుకాణ యజమానులు కూడా వారి వారి సమస్యలను అధికారులకు తెలియపర్చారు.సానుకూలంగా స్పందించిన అధికారులు గ్రామాల్లో లూజు విత్తనాలు అమ్మిన,నకిలీ విత్తనాలు అమ్మిన మా దృష్టికి తీసుక రావాలని,తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనకీల్లో కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి,మండల వ్యవసాయ శాఖ అధికారి పూర్ణిమ,కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్,పోలీస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



### మంత్రులతో ఉమ్మడి జిల్లాల సమీక్షా సమావేశంలో

# పాలకుర్తి ఎమ్మెల్యే పలు కీలక సూచనలు

**పాలకుర్తి నవభూమి మే 29 :**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయ పనులు, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇల్లు పథకం, భూభారతి, వరంగల్ ఎయిర్పోర్ట్ అభివృద్ధి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై సమగ్రంగా చర్చించారు.ఈ సమీక్షలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, ఎంపీలు కడియం కావ్య, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, భూక్యా మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు,కాంట్రాక్టర్లపై అధికారులు పర్యవేక్షణ పెంచాలని, జాప్యం లేదా తప్పులేమీ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి రైతు ధాన్యం సమయానికి సేకరించబడేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ ఇల్లు పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ఈ పథకం అన్యాయంగా అనర్హులకు చేరనీయకూడదని స్పష్టం చేశారు.వ్యవసాయంపై మాట్లాడుతూ, నకిలీ విత్తనాల లావాదేవీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులను మోసం చేసే అక్రమాలకు అవకాశం



లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాల సీజన్ను దృష్టిలో ఉంచుకొని,రైతులకు యూరియా వంటి ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి,స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస, జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు, రైతుల సంక్షేమం,మౌలిక వసతుల అభివృద్ధిపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించబడ్డాయి. పాలకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నేతలు హరిశ్చందంగా వివరించారు.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

◆ మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

◆ 56 కేజీల బారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన కాంగ్రెస్ నాయకులు






**కాటారం,మే 30 నవభూమి ప్రతినిధి:**రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాటారం మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం రోజున ఉదయం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పుట్టిన రోజు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 56 కేజి ల భారీ కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేసి మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి మిఠాయిలు పళ్ళు పంపిన చేయడం జరిగిందని తెలిపారు.మంత్రి శ్రీధర్ బాబు మన ప్రాంతం కోసం నిరంతరం కృషి చేస్తూ అలాగే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ పారిశ్రామిక మంత్రి గా రాష్ట్రానికి లక్ష కోట్ల పై చిలుకు పెట్టుబడులు తీసుకొచ్చారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తండ్రి స్వర్గీయ శ్రీ శ్రీపాద రావు గారి అకాల మరణం తర్వాత రాజకీయాలలోకి వచ్చిన శ్రీధర్ బాబు నాటి నుండి నేటి వరకు మంథని నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలనలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా కూడా తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు పరుస్తూ అటు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప నుండి బయట పడేయడానికి ముఖ్యమంత్రితో కలిసి అహర్నిశలు కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు.అలాంటి నాయకుని మీద స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి రాజకీయ సన్యాసం తప్పదని మంత్రి శ్రీధర్ బాబు మీద వారి కుటుంబ సభ్యుల మీద అమర్యాదగా అనుచిత వాక్యాలు చేస్తూ రాజకీయ మనుగడ పొందాలని చూస్తున్నారని, అలాంటి వ్యాఖ్యలు రాజకీయ విలువలకు వ్యతి రేకమని,అలాంటి వ్యాఖ్యలు మరోసారి పునరావృతం కాకుండా చూసు కోవలసిందిగా హెచ్చరించారు.మంథని నియోజక వర్గంలో అభినవ లక్ష్మనునిగా శ్రీను బాబు అన్న కు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజలకి ఏ సమస్య వచ్చిన నేనున్నా అంటూ క్షణాలలో సమస్య పరిష్క రిస్తున్నారని తెలిపారు.మరోసారి మంత్రి శ్రీధర్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని కోరుకుంటున్నట్టు,కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ముందస్తు ప్రణాళికతో విజయవంతమైన

# వేసవి విద్యుత్ నిర్వహణ: సిఎస్ఇజె నరేష్


**మహబూబాబాద్ టౌన్ మే 30, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జె. నరేష్ వేసవి కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేసినట్లు వెల్లడించారు. గత నవంబర్ నెల నుంచి ప్రణాళికను సిద్ధం చేసి, అవసరమైన చర్యలు చేపట్టి విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించగలిగామని తెలిపారు.లోడ్ పెరిగే ప్రాంతాలైన మన్నెగూడెం, గంగారాం, బొమ్మకల్, ఉప్పరిగూడెంలలో 5 ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పగా, ఎల్లంపేట, డోర్నకల్‌లో 5 ఎంవిఎ నుంచి 8 ఎంవిఎకు సామర్థ్యం పెంచామని వివరించారు. ఇప్పటివరకు 244 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, 119 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచడం ద్వారా ఓవర్‌లోడ్ సమస్యను నివారించామన్నారు. మహబూబాబాద్ టౌన్, రూరల్, డోర్నకల్, కొత్తపేట, కేసముద్రం, కురవి, మరిపెడ, తొర్రూర్ టౌన్లలో ఓవర్‌లోడ్ తగ్గించామని పేర్కొన్నారు.గతంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో ఒక వీసీబీపై రెండు లేదా అంతకంటే ఎక్కువ 11 కేవీ ఫీడర్లు ఉండేవి, దీంతో ఒక ఫీడర్‌లో అంతరాయం ఏర్పడితే మిగతా ఫీడర్లకూ సమస్య వచ్చేది. దీనిని నివారించేందుకు బే ఎక్స్‌టెన్షన్, ప్రత్యేక వీసీబీలు ఏర్పాటు చేసి, 9 వీసీబీల ద్వారా తొర్రూర్ డివిజన్‌లోని పోచంపల్లి, రేగుల, వడేకొత్తపల్లి, బొమ్మకల్, ఎల్లంపేట, వీసంపల్లి, డోర్నకల్ ప్రాంతాల్లో అంతరాయాలు తగ్గించామన్నారు.అలాగే, 33 కేవీ



ఇంటర్‌లింక్ లైన్ వ్యవస్థ ద్వారా సబ్‌స్టేషన్ల మధ్య అనుసంధానం ఏర్పాటు చేసి, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా సులభతరం చేశామని, 14.2 కిలోమీటర్ల మేర వేములపల్లి నుంచి పెద్దముప్పారం, నెల్లికుదురు నుంచి కచ్చిగాళ్ వరకు ఇంటర్‌లింకింగ్ లైన్లు నెలకొల్పామని తెలిపారు. రామంజపురం, ఖానాపురం, ఉంగళ్‌పురం, దంతలపల్లి ప్రాంతాలకు ప్రత్యామ్నాయ సరఫరా అందిస్తున్నామన్నారు.వోల్టేజ్ హెచ్చుతగ్గులు నివారించేందుకు 55-600 కేవీఏఆర్, 1-2 ఎంవీఏఆర్ కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేసి, పవర్ ఫ్యాక్టర్ మెరుగుపరిచామని, దీనివల్ల లైన్ ఓవర్‌లోడ్, టెక్నికల్ నష్టాలు తగ్గి, పరికరాల మన్నిక పెరిగిందని వివరించారు.ముందస్తు ఏర్పాట్లు, ఉద్యోగుల నిబద్ధత వల్లే ఈ వేసవిలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా సాధ్యమైందని జె. నరేష్ తెలిపారు.

# పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీరెడ్డి

◆ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి





**పాలకుర్తి నవభూమి మే 30 :**జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన,సిద్దార్థ హై స్కూల్ ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ కుమారుడి వివాహ వేడుకకునియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించి,సుదీర్ఘ, సుఖమయ దాంపత్య జీవితం కావాలని ఆకాంక్షించారు.అనంతరం పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్ లో నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని ఆంజనేయులు మనమరాలు నూతన పుష్పలంకరణ వేడుక లో పాల్గొన్న హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి చిన్నారిని ప్రేమగా ఆశీర్వదించి,కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం,హాట్యా తండాలో జరిగిన మరో వేడుకలో ఓయూ విద్యార్థి నాయకులు విజయ్ కుమారుని మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, బలమైన ఆరోగ్యం, ఉజ్వలా భవిష్యత్తు కలుగాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కమ్మగాని నాగన్నా, యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, రమేష్, మాజీ జడ్పీ కోఆప్షన్ ఎండి మదర్, గణేష్, యకన్న, పార్టీ సీనియర్ నాయకులు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 30 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం సిఐటియు 55వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు మండల, పట్టణ కన్వీనర్లు మంచాల మధు, వడ్డపల్లి యాదగిరి హాజరై సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల శ్రమను దోచుకుంటున్న పెట్టుబడిదారుల వ్యతిరేకంగా సిఐటియు పోరాటం చేస్తుందని వారు అన్నారు. కార్మిక శక్తిని చాటేందుకు వారినిఐక్యం చేసింది వారి హక్కుల సాధన కోసం నిరంతరం ముందుకెళుతుందని సిఐటియు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, నాయకుడు లక్ష్మయ్య రజనీకాంత్ సత్తయ్య రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి ,సురేష్, బాలయ్య, మధుసూదన్, అంజయ్య ,తదితరులు ఉన్నారు.

## రైతుల వద్ద ధాన్యం తక్కువ ధరకు ఖరీదు చేస్తే చర్యలు తప్పవు

### పలు రైస్ మిల్లర్లను ఆదేశించిన

### కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి




**కాటారం,మే 30 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి లో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రోజున కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఎస్ఐ అభినవ్ తో కలిసి సందర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,ఆరిన కూడా కాంటాలు పెడుత లేరని కొంతమంది రైతులు తెలుపగా వెంటనే కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడి త్వరితగతిన ధాన్యాన్ని తరలించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం అంకుశాపూర్ లోని అన్నపూర్ణ రైస్ మిల్లు ను సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి దిగుమతి చేసిన ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయవద్దని, కాంటాల విషయంలో,మ్యాచర్ విషయంలో రైతులను నిలువు దోపిడీ చేసి మోసగించవద్దని మిల్లర్లను ఆదేశించారు.ఒకవేళ రైతులను ఇబ్బంది పెట్టినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి,ఎస్ఐ అభినవ్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఎడ్ల సతీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా మహా మృత్యుంజయ హెూమం, అభిషేకం



**భూపాలపల్లి,మే 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రమ్య రాజబాబు,మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ ల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శ్రీధర్ బాబు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలనీ జన్మదినం సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి సన్నిధిలో మహా మృత్యుంజయ హెూమం ను పండితుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.హెూమం అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీధర్ బాబు పేరు పై,వారి కుటుంబ సభ్యుల పేర్ల పై అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్,సీనియర్ నాయకులు షేకిల్,అమృతం సారయ్య,లేతకరి రవి,ఇనుముల సదువలి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండగొర్ల సంతోష్,శివరామకృష్ణ,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూనూరి సంతోష్,పనేం శ్రీను పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
శనివారం
31,మే, 2025

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జూపల్లి అరుణ్



**వీపనగండ్ల, మే 31 నవభూమి :**వీపనగండ్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం పాలైనప్పుడు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ చాలా ధైర్యాన్నిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రథమ ప్రాధాన్యత ఆరోగ్యానికి ఇస్తున్నారని, ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గుజ్జుల బాలస్వామి 60000/–దయ్యపు జానమ్మ 49000/– ప్రాణమును పెద్ద గసర్ల 20000/– ఆవుల శివుడు 13,500/– లకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను జూపల్లి అరుణ్, మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అలాగే మండల కేంద్రంలో పెబ్బేటి శివ భారతి దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వల్లభాపురం నారాయణరెడ్డి, బొల్లారం సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి,ఎస్. రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి,పాము రాజశేఖర్, వైయస్ వెంకటయ్య, మునిగొండ గోపి, కావలి మహేష్, డిజె శివ, రఘు పెబ్బేటి మహేష్, దయ్యపు మధు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణీ

### కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్






**కాటారం,మే 30 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56 వ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు 56 కేజీల బారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సంధర్భంగా కాటారం మాజీ ఉప సర్పంచ నాయిని శ్రీనివాస్ కాటారం గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సుమారు 35 మంది పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్ తో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మేస్త్రి కుమార్తె వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ.21000 ఆర్థిక సాయంతో పాటు పట్టుచీర

### మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5000 ఆర్థిక సాయం



**కల్వకుర్తి,కడ్తాల్,మే30,నవమిన్యూస్:**–కడ్తాల్ మండలంలో బాలరాజ్ మేస్త్రి సంఘం అధ్యక్షుడు కుమార్తె కల్పన వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000 ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర కానుకగా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు. ఆయనకు తోడు కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ పేదింటి ఆడపడుచుకు వివాహానికి ఇబ్బంది అయిన ఆదుకోవడానికి తన ట్రస్ట్ ఉందని తెలిపారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేదింటి ఆడపడుచు వివాహానికి ఇబ్బంది వస్తే మేనమామల ఆదుకోవడానికి తానున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ డైరెక్టర్ లయక్ అలీ రైతు సమితి అధ్యక్షులు మంగళపల్లి నరసింహ మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య హెచ్ఆర్ మహేష్ కుమార్ గౌడ్ నాయకులు సాలె పాండు పాండు నాయక్ మహేష్ గౌడ్ అంజి రాజా జగన్ యాదవ్ శంకర్ శ్రీకాంత్ శ్రీను వెంకటేష్ శ్రీను నాయక్ వరికుప్పల కృష్ణ వరికుప్పల వెంకటేష్ బోసు యాదయ్య వరికుప్పల అంజయ్య రేవల్లి యాదయ్య గండికోట నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యూత్ జిల్లా అధ్యక్షుడిగా నరేష్

**మిర్యాలగూడ నవభూమి, మే 30:–** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్గొండ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడుగా ధనావత్ నరేష్ నాయక్నియామక పత్రం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్ అందజేశారు. దామరచర్ల మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన ధనావత్ నరేష్ గిరిజన సంఘం నల్లగొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడైన సందర్భంగా ధనావత్ నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గిరిజన సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారం దిశగా ఉద్యమాలను చేపడతామన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. అదేవిధంగా గిరిజన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీగా ప్రభుత్వం ప్రకటించాలని వారు కోరారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనవత్ శ్రీనునాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీనునాయక్, నాగు నాయక్ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



### ప్రతి రోజు ద్యానం చేయండి

# ఆరోగ్యంగా ఉండండి

◆ హార్ట్ ఫుల్ నెస్ కో ఆర్డినేటర్ డాక్టర్.రమణ ◆ ప్రతిరోజూ గంట సమయం ధ్యానం చేయడం వల్ల శరీరంలో ఎన్నో మార్పులు వస్తాయి ◆ ఆదర్శ పాఠశాలలో సామూహిక ధ్యాన శిబిరం ◆ కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య



**కాటారం,డిసెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి లో గల ఆదర్శ పాఠశాలలో గురువారం రోజున హార్ట్ ఫుల్ నెస్ ఆద్వర్యంలో సామూహిక ధ్యాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ సంధర్భంగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థ కో ఆర్డినేటర్ డాక్టర్.రమణ ద్యానం వలన కలుగు లాభాల గురించి సాధకులకు తెలియజేసారు. సుమారుగా 100 మంది పాల్గొన్న ఈ శిబిరంలో గురువులు ద్యానం వలన లాభాలు,ద్యానం వలన ఉపయోగాలు ఏమిటి అనే అంశంపై సాధకులకు క్లుప్తంగా వివరించారు. అందరితో ద్యానం చేయించి,ఎలా చేయాలో ప్రాక్టికల్ గా ద్యానం చేయించి,శిక్షణ ఇచ్చారు. డాక్టర్.రమణ తాను చేసిన ద్యానం యొక్క అనుభవాలను సాధకుల తో పంచుకున్నారు. మెడిటేషన్ అనేది మంచి మెడిసిన్ లాంటిదని,దీని వల్ల మెంటల్లీ,ఫిజికల్లీ వచ్చే స్ట్రెయిన్ నుంచి రిలీఫ్ అవ్వొచ్చని అన్నారు. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో స్ట్రెస్,హెల్త్ ప్రాబ్లమ్స్ వెరీ కామన్ అయి పోయాయని వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అందు కోసం,చాలా ప్రయత్నించాల్సిన అవసరం లేదని, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరి పోతుందని తెలిపారు. మెడిటేషన్ అనేది చాలా రకాల సమస్య లకు మెడిసన్ లా పనిచేస్తుంది అని అన్నారు. కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు మెడిటేషన్ చేయడం వల్ల మన శరీరంలో ఎన్నో మార్పులు కనిపిస్తాయని అన్నారు. స్ట్రెస్.. స్ట్రెస్.. స్ట్రెస్.. ఈ స్ట్రెస్ గురించి ఆలోచిస్తే మరింత స్ట్రెస్ వస్తుందని,మీరు దీనిని తగ్గించు కోవాలంటే రోజుకి ఒక గంట పాటు మెడిటేషన్ చేయండి చాలని తెలిపారు. మెడిటేషన్ అనేది స్ట్రెస్ లేవల్స్ ను తగ్గించి నెగిటీవ్ ఆలోచనల్ని దూరం చేస్తుందని, కొంతమంది ప్రొఫెషనల్స్ పై చేసి స్టడీ లో ఈ విషయం తేలిందని తెలియజేసారు. వారం పాటు మెడిటేషన్ చేసిన ప్రొఫెసర్స్ కు స్ట్రెస్ లెవల్స్ అమాంతం తగ్గినట్లుగా తేలిందని అన్నారు. ఫోకస్ అనేది ప్రతి విషయంలోనూ చాలా హెల్ప్ చేస్తుందని,ఏదైనా పని సక్సెస్ అవ్వాలంటే మనం దానిపై పూర్తిగా




ఫోకస్ చేయాలని,ఇలా ఫోకస్ ను పెంచు కోవడానికి మెడిటేషన్ హెల్ప్ చేస్తుందని అన్నారు. అంతే కాదు క్రమం తప్పకుండా మెడిటేషన్ చేస్తే గనుక మతి మరుపు దూరమై జ్ఞాపకశక్తి పెరుగుతుందని,మనపై మనకి సెల్ఫ్ అవేర్‌నెస్ కూడా పెరుగుతుందని తెలియజేసారు. రోగనిరోధక శక్తి పెరగుతుందని,కొంత మందికి కొన్ని ఆరోగ్య సమస్యలు ఊరికే వస్తాయని,జ్వరాలు, దగ్గు,జలుబు లు వస్తూనే ఉంటాయని దీనికి కారణం వారిలో రోగ నిరోధక వ్యవస్థ సరిగా లేక పోవడం వల్లనే అని అన్నారు. కానీ మెడిటేషన్ చేయడం వల్ల ఈ సమస్యలన్నీ దూరమవుతాయి అని అన్నారు. ఇమ్యూనిటీ బలంగా మారు తుందని,కాబట్టి చక్కగా మెడిటేషన్ దిన చర్యలో భాగంగా ప్రతి రోజూ ఒక గంట పాటు చేయాలని కోరారు. ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కర్నాకర్ రావు మాట్లాడుతూ ద్యానం చేయడం వలన స్ట్రెస్ తగ్గుతుందని,స్ట్రెస్ తగ్గితే ఆటోమిటిక్ గా నిద్ర పడుతుందని,మరీ ఇంకా బాగా నిద్ర పోవాలంటే రోజూ పడుకునే ముందు మెడిటేషన్ చేయాలని,దీనివల్ల చక్కగా నిద్ర పోతారని తెలియజేసారు. ఈ ధ్యానాన్ని మీరు ఎప్పుడైనా,ఎక్కడైనా చేయొచ్చని,కేవలం 10 నిమిషాలలో ఎలాంటి ఎక్విప్‌మెంట్ లేకుండానే చేయొచ్చని,మార్నింగ్, ఈవెనింగ్,బెడ్ సమయం లో కూడా చేయొచ్చని అన్నారు. మీకు ఎప్పుడైనా స్ట్రెస్‌గా అనిపించినప్పుడు,లంచ్ బ్రేక్,ఆఫీస్ టైమ్ లో కూడా ఈ ధ్యానాన్ని హ్యాపీగా చేసేయొచ్చని అన్నారు. ఈ ధ్యాన శిబిరంలో వచ్చిన సాధకులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓపిగ్గా ధ్యానంలో లీనమైపోయారు. గురువులు చెప్పిన,నేర్పిన మంచి మంచి విషయాలు వింటూ ధ్యానంలో లీనమై పోయారు. మండల నలుమూలల నుండి సాధకులు పాల్గొన్నారు. ఈ ధ్యాన శిబిరంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ రోజు జరిగిన ధ్యాన శిబిరంలో రాజకీయ నాయకులు, ప్రభుత్వ,ప్రైవేట్ అధికారులు,వివిధ సంఘాల నాయకులు,మండల నలుమూలల నుండి ధ్యాన సాధకులు,తదితరులు పాల్గొన్నారు.

### వాలీబాల్ క్రీడాకారులకు డ్రెస్ కిట్,

# అల్పాహారం అందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి, మే 30:–** మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో బిఎల్ఆర్ బ్రదర్ ఎన్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో నెల రోజుల నుండి నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ క్రీడాకారులకు సమ్మర్ క్యాంప్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్, డ్రెస్ కిట్ అల్పాహారం అందించారు. చిన్నారి క్రీడాకారులతో సరదాగా కాసేపు వాలీబాల్ గేమ్ ను ఆడి శిక్షణ క్రీడాకారులని ప్రోత్సహించారు. ఆయన మాట్లాడుతూ నేటితరం పిల్లలు మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ కు అలవాటు పడి శారీరిక ఆరోగ్యం మీద దృష్టి పెట్టడం లేదన్నారు. సమ్మర్ క్యాంపులను ఉపయోగించుకొని భవిష్యత్ తరాల వారు శారీరక ఫిట్నెస్ సాధించి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. చిన్నారి క్రీడాకారులు చదువుతోపాటు క్రీడలను కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మైదానాన్ని వారి ఆధ్వర్యంలో ఎంత అభివృద్ధి చేశారో వివరించారు. ఇక ముందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటివి నిర్వహిస్తామన్నారు. గత 15 ఏళ్లుగా ప్రతి సంవత్సరం దసరా సెలవుల్లో వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీనియర్ క్రీడాకారుల మద్దతుతో అత్యంత అట్టహాసంగా భారీ ప్రైజ్ మనీ ఇతర సదుపాయాలతో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ ఇచ్చిన కోచ్లను సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్యులు ఆడోత్ అశోక్ నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్లు దేశిరెడ్డి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, వెంకన్న, కొమ్ము శ్రీను, 25వ వార్డు ఇన్చార్జి జానకిరామ్రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, బూడిద సైదులు, మహేందర్ రెడ్డి, ఎంఇఓ బాలాజీ నాయక్, వాకర్స్ అధ్యక్షులు లక్ష్మణ్, శరత్, కోచ్ లు నాగరాజు, అశోక్ చారి, మనోహర్,లక్ష్మణ్, అనిల్ కాంగ్రెస్ పార్టీ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద మౌలిక వసతులు కల్పించాలి



**భువనగిరి–నవభూమి:**జూన్ 7 పవిత్ర బక్రీద్ పండుగ ఉన్నందున ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టరు హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాలులో బక్రీద్ పండుగ పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మత పెద్దలు చేసిన సూచనలు, సలహాలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. కరెంట్, మంచినీరు వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటుచేయాలన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్త బండ్లు అందుబాటులో ఉంచాలని, చెడు వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటింటికి వేస్టేజ్ కవర్లు పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అందుబాటులో ఉండాలని ఫిర్యాదులు వచ్చిన వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్యలు పరిష్కరించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద రెవెన్యూ పోలీస్ వెటర్నరీ అధికారులు నిరంతరం నిగా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఎలాంటి అవాంఛనీ య సంఘటన జరగకుండా,సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగకు జరుపుకోవాలని తెలిపారు. పండగ దృష్టిలో పెట్టు కొని అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈద్గాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్యశాఖ అధికారిని ఆదేశించారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ పవిత్ర బక్రీద్ పండుగ ఉన్నందున మసీదుల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామని, బక్రీద్ పండుగ రోజులలో పూర్తి బందోబస్తు ఉంటుందని, ప్రతి రోజు పెట్రోలింగ్ నిర్వహిస్తామని, సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో బక్రీద్ పండగను నిర్వహించుకోవాలని అన్నారు. బక్రీద్ పండుగ రోజున మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఏసిపి లక్ష్మీనారాయణ, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, డిపిఓ సునంద, జిల్లా పశు వైద్య శాఖ అధికారి యాదయ్య, మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి,మే30,నవభూమీన్యూస్:**–కల్వకుర్తి అసెంబ్లీ,కల్వకుర్తి మండలం వేంకటాపూర్ తండా గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో వెంకటపూర్ తండా గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ నాయక్,%దీ=ా% నాయకులు యాదయ్య,పాండు,రాజు మరియు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత కోసం ఒక అడుగు ముందుకు

### మిర్యాలగూడ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులకు 12 మినీ ట్రక్కులు




**మిర్యాలగూడ నవభూమి, మే 30:–** స్వచ్ఛత కోసం ఒక అడుగు ముందుకు, పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యతంటూ మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్య పనులు మరింత మెరుగైన పద్ధతిలో సేవలందించేందుకు గాను సుమారు 12 మినీ ట్రక్కులు మిర్యాలగూడ మున్సిపాలిటీకి వచ్చాయి. గత జనవరి 2024 మున్సిపల్ పాలకవర్గం ఆఖరి సమావేశంలో మినీ ట్రక్కుల కొనుగోలుకు తీర్మానించారు. ఆన్ లైన్ టెండర్ల ద్వారా సుమారు కోటిన్నర రూపాయలకు కొనుగోలు చేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం సుమారు 45 వరకు ఉన్నాయి. కొనుగోలుతో చెత్తావార్డుల్లో తిరిగి డంపింగ్ యార్డుకు చేరవేసే పనులు మేరుగు పడనున్నాయి. మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న వంద రోజుల కార్యక్రమం నాడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించ నున్నారని అధికార వర్గాల ద్వారా తెలిసింది.

# గ్రామ పరిపాలన అధికారి పోస్టులకు 130 మంది హాజరు 110 మంది అర్హత






**మహబూబాబాద్ టౌన్ మే 30, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలో గ్రామ పరిపాలన అధికారి (జీపివో) పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన ప్రక్రియలో మొత్తం 130 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 110 మంది అర్హత సాధించినట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 103 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన శుక్రవారం పూర్తయినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. బ్రహ్మాచారి తెలిపారు. ప్రభుత్వ నుండి నియామక ఆదేశాలు వచ్చిన తర్వాత అర్హులైన అభ్యర్థులకు గ్రామాలు కేటాయించబడతాయని ఆయన తెలిపారు. ఈ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ గోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి మే 30**(హైదరాబాద్) పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పూనుకునే సంకల్పంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను మంజూరు చేయడం గర్వకారణంగా, ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డిలు హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యశశ్విని ఝాన్సీరెడ్డిలు నియోజకవర్గ ప్రజల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఈ విద్యా సదుపాయం స్థానిక విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అదనంగా, సీఎం ఈ నిర్ణయం ద్వారా పాలకుర్తి ప్రాంతానికి వచ్చే విద్యా ప్రగతిని వివరించి,త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మద్దతు తెలిపిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డికి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డికి స్థానికులు అభినందనలు తెలియజేశారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం..

**సూర్యాపేట-నవభూమి :**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గం బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తూ నియంతృత్వం పాలన సాగిస్తూ నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో బూటక ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని వెంటనే మావోయిస్టులతో చర్చలు జరిపి ఆపరేషన్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిర ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జూన్ 8న సిపిఐ సూర్యాపేట జిల్లా మహాసభలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఎల్లవుల రాములు, ఉస్తెల నారాయణరెడ్డి, ధూళిపాల ధనంజయ నాయుడు, మేకల శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి,




మండవ వెంకటేశ్వర్లు, ఎల్లంల యాదగిరి, పోకల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, ఎస్కే లత్తు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్




**పాలకుర్తి నవభూమి మే 30 :**జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన ధారణ లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించగా,అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరిష్‌లు బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి, 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు తాళ్లపల్లి రత్నాకర్, పెండ్లి భాస్కర్, మృతుడి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో హొటల్స్,బేకరీలలో తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్






**కల్వకుర్తి,మే30,నవభూమిన్యూస్:-**నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని హొటల్స్ బేకరీలపై కల్వకుర్తి మున్సిపల్ కమీషనర్ దాడులు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి లో హొటల్స్ రెస్టారెంట్లు మరియు బేకరీ ల పై జరిపిన దాడులలో క్లీన్ మరియు హైజీన్ మైంటైన్ చేయని హొటల్స్ అలాగే లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న హొటల్ ల యాజమాన్యం కి జరిమానా నోటీసులు జారీ చేయడం జరిగింది. దాదాపు 8 హొటల్స్ మరియు బేకరీ లకు నుంచి రూ. 80,000/- జరిమానా విధించి వసూలు చేయడం జరిగిందని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. మరియు మరలా పట్టుబడితే మునిసిపల్ యాక్ట్ 2019 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని కమీషనర్ హొటల్స్ యాజమాన్యం తెలియజేశారు.మున్సిపాలిటీ పరిధి లో ఉన్న మిగతా హొటల్స్ కూడా నాణ్యమైన మరియు నాణ్యత కలిగిన ఆహారాన్ని మాత్రమే సరఫరా చేయాలి అని కమిషనర్ హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ మెహమూద్ షేక్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివ రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 1న హైద్రాబాద్‌లో బీసీల రాష్ట్ర స్థాయి సమావేశం

### బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి లింగంగౌడ్



**మిర్యాలగూడ నవభూమి మే 30:-** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ల అమలు, దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన, భవిష్యత్తు బీసీ ఉద్యమ కార్యాచరణపై చర్చించేందుకు జూన్ 1న హైదరాబాద్ బంజారాహిల్స్ లో ఉన్న కళింగ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నియోజకవర్గ నేతలు హాజరు కావాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు, త్వరలో దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో సమగ్ర కులగణన అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను సమావేశంలో ప్రకటించనున్నట్లు లింగంగౌడ్ తెలిపారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో రైతులు పాల్గొనండి

### మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



**వీపనగండ్ల, మే 31 నవభూమి :**వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని రైతులు నేడు రైతు వేదికలో నిర్వహించే వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమానికి రైతులు హాజరవ్వాలని, మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్,ఏ ఈ ఓ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, వానాకాలంలో రైతులు పండించే పంటల పైన అవగాహన కల్పించడం కోసం వ్యవసాయ శాస్త్రవేత్తలు పలు సూచనలు సలహాలు ఇస్తారని తెలిపారు.వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని రైతులు వ్యవసాయం సాగు చేసుకోవాలని అన్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

### పరాధీనంలో తెలంగాణ పల్లెలోని

# భూములు ఆందోళనలో పేద రైతులు

**తెలంగాణ-నవభూమి :**తెలంగాణ పల్లెలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తర్వాత దాని కొనసాగింపుగా 1980 తరువాత తెలంగాణలో నక్సలైట్ ఉద్యమంతో గ్రామాలలో ఉన్న భూస్వాములు, జాగీర్దారులు,దేశ్ ముకులు గ్రామాలను, భూములను వదిలి పట్టణాలకు వలస పోయిన తర్వాత ఆ గ్రామాల మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి మళ్లీ తెలంగాణ పల్లెలలో ఆనాటి వలసదారులే ఈనాడు రైతుల నుండి వందల ఎకరాలలో భూములు కొని ఫామ్ హౌస్ పేర్లతో నయా భూస్వామ్య విధానం కళ్ళ ముందే కనబడుతుంది. గతంలో అయితే భూస్వాములు ఆ గ్రామాల రైతులకు తెలిసేవారు కానీ ఇప్పటి ఫామ్ హౌస్ పట్టాదారులు ఆ గ్రామస్తులకు కనీసం పరిచయం కూడా ఉండరు అదేనేమో ఈ ఫామ్ హౌస్ కల్చర్ తెలంగాణ పల్లెల్లో 2005 సంవత్సరం వరకు ఆ గ్రామాలలో రైతుల అవసరాల కోసం భూములు అమ్ముకుంటే పక్కన ఉన్న రైతులు గ్రామస్తుల సమక్షంలో గ్రామపంచాయతీ దగ్గర ఆ భూమికి ధర నిర్ణయించి వాయిదాల పద్ధతిలో పంటల మీద వచ్చిన ఆదాయంతో ఆరు నెలలకు ఒక కిస్తీల రూపంలో కొన్నవారు. అమ్మినవారికి డబ్బులు కట్టి సాదా బైనామా లేదా రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు. కానీ ఇప్పుడు ఏ గ్రామంలో నైనా భూములను అమ్మితే ఆ పక్కకు ఉన్న రైతు కూడా తెలియకుండా అమ్మడమే రియల్ ఎస్టేట్ వ్యాపారమా ? ఈ వ్యాపారంతో భూమిని రెండు రకాలుగా విభజించవచ్చు ! 1. భూమిని నమ్ముకునేవారు రైతులు2. భూమిని అమ్ముకునేవారు. కొని,అమ్మేవారు వ్యాపారులు ఈ రియల్ ఎస్టేట్ వ్యాపార భూతం తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రైతుల భూములను దవానంల దహించి వేస్తుంది. పట్టణాలలో,నగరాలలోవిదేశాలలో డబ్బు ఉండి వ్యవసాయం అంటే తెలియని వారి చేతుల్లోకి తెలంగాణ వ్యవసాయ భూములు సగానికి పైగా వెళ్లిపోయాయి. ముఖ్యంగా హైదరాబాద్ కు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల వ్యవసాయ భూములు సగం కంటే ఎక్కువగా ఆ గ్రామ రైతులు కానీ రైతుల చేతుల్లోకి వెళ్లిపోయాయి అంటే అతిశయోక్తి కాదు. తెలంగాణలో ఉన్న 80 శాతం మంది పేదలకు 10 ఎకరాలు 5 ఎకరాలు లోపు ఉన్న రైతులే ఉన్నారు. 1971లో వచ్చిన భూ పరిమితి చట్టం ప్రకారం భూస్వాముల నుండి భూములను తీసుకొని పేద మధ్యతరగతి వారికి పంచారు అదే సమయంలో భూస్వాములు , దేశముఖులు దొరలు రెడ్లు తమ ఇంట్లో పని చేసే వారి పేరు మీద , జీతగాళ్ల పేరు మీద కుక్కల పేర్ల మీద జంతువుల పేర్ల మీద కూడా భూములు రాసుకున్నారని నానుడి. మహబూబ్నగర్ నల్గొండ రంగారెడ్డి జిల్లాలో భూదాన్ బోర్డు ఆధ్వర్యంలో భూస్వాముల నుండి భూములను తీసుకొని పేదవారికి పంచిన సంఘటన అందరికీ తెలిసిందే . అదే సమయంలో కౌలుదారి చట్టం , భూ పరిమితి చట్టం రావటముతో భూస్వాములందరు కొంచెం





వెనక్కి తగ్గారు. 1970- 80 దశకంలో పేదలు బడుగు వర్గాల వారు ఎకరా రెండు ఎకరాలు చొప్పున కొనుక్కొని విస్తరించుకుంటూ వచ్చారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గరీబి హటావో కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని ఎస్సీ లు, మైనారిటీ , ఎస్టీ బీసీలకు భూ పంపిణీ చేశారు. దీంతో కొంతమేర పేద వర్గాలకు భూములు దక్కాయి. మరోవైపు భూమికోసం భుక్తి కోసం పేదవాడి విముక్తి కోసం అంటూ కమ్యూనిస్టులు కూడా పేదవారికి భూ పంపిణీ చేశారు. 1980- 90 దశకంలో నక్సలైట్లు ప్రభావములు ఉధృతంగా ఉండటంతో ఎవరు కూడా భూములు అమ్మడం కొనడం వైపు వెళ్ళలేదు . ఒకవేళ అమ్మిన తమ పక్క భూములవారికి విక్రయించే పద్ధతి కొనసాగుతుంది. 1990 నుండి 2004 సంవత్సరాలు వరకు భూములు పైన అంత శ్రద్ధ ఎవరికి లేదు . దానికి ప్రధాన కారణం సరైన వర్షాలు లేక పంటలు పండక శ్రద్ధ పెట్టలేదు . నీరు లేక కరెంటు లేక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుని అన్నమో రామచంద్ర అంటూ కాలం వెళ్లి తీశారు . 2005 తరువాత కొద్దిపాటి వాతావరణ మార్పులు జరగడం వర్షాలు సరిగా కురవటం చిన్నా పెద్దా రైతులు మళ్లీ వ్యవసాయం వైపు మొగ్గ చూపారు . అ ప్పటినుండి నక్సల్ ప్రభావం కూడా తగ్గడంతో నిన్నటి వరకు గ్రామాలు పట్టణాలు వదిలిన భూస్వాములు తిరిగి గ్రామాలకు చేరారు దీనితో భూముల ధరలు పెరుగుతూ వచ్చాయి. హైదరాబాదు నగరంలో ఐటీ రంగం విస్తరించడంతో పెట్టుబడిదారులు అందరు కూడా హైదరాబాద్ చుట్టూ 50 కిలోమీటర్ల వరకు భూముల కొగోలు ప్రారంభించారు. దీంతో ఒక్కసారిగా భూములకు ధరలు రెక్కలు వచ్చాయి . తెలంగాణ ఉద్యమ క్రమంలో 2006 నుండి 2014 వరకు కూడా భూముల ధరలు అంతంత మాత్రమే ఉన్నాయి . తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ మొత్తంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి పల్లె నుంచి పట్నం వరకు లక్షల్లో ఉన్న భూములు కోట్లకు పెరిగాయి . భారతదేశం వాసులతో పాటు ప్రపంచ దేశాల వాసులు కూడా హైదరాబాద్ నగరం కేంద్రంగా నివాసం ఉండడానికి వ్యాపారాలు చేయటానికి భూములు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తున్నారు. బడ వ్యాపారస్తులందరూ సినీ నటులు అందరు కూడా హైదరాబాద్ శివారులో వందల కొద్ది ఎకరాలను ఖరీదు చేసి ఫామ్ హౌస్ ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో భూముల కు దర్గా ధరల రెక్కలొచ్చి సామాన్యులకు అందనంత దూరం ఎగు రు తున్నాయి . మళ్లీ మధ్యతరగతి పేదలు భూమి నేలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ప్రతి బడా వ్యాపారి ప్రతి చోటామోటా రాజకీయ నాయకులు పట్టణాల్లో గృహాలు నివాసాలు ఉండడంతో పాటు ఫామ్ హౌస్ లు ఉండటం ప్రెస్టేజ్ గా మారిపోయింది . ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ రింగ్ రోడ్డు రావడం, త్రిబుల్ ఆర్ రోడ్డు విస్తరణ రావడంతో మరింత శరవేగంగా భూములకు రెక్కలొచ్చి సామాన్యులకు దూరమవుతున్నాయి . తెలంగాణ చుట్టూ 100 కిలోమీటర్ల దూరంలో , పట్టణాల్లో మారుమూల పల్లెల్లో సైతం భూ వ్యాపారస్తు చేరుకున్నారు. ముందుగా దొరికినంత కొనికొని ఆ తర్వాత తర్వాత విస్తరిస్తున్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలకు సరియైన ఆదాయం లేక ఇంట్లో శుభకార్యం జరగాలన్న ముందుగా భూములనే విక్రయిస్తున్నారు . హైదరాబాద్ చుట్టుపక్కల 100 కిలోమీటర్ల వరకు కూడా ప్రధాన రహదారులు రహదారులు ఎక్కడ చూసినా పంట పొలాలు మాయమైపోయాయి . రోడ్డు ఇరువైపులా ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారమే సాగుతోంది. భూ పరిమితి చట్టం అమలులో లేకపోవడంతో ఒక్కొక్కరు వందలు వేల ఎకరాలు కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. నయా భూస్వామ్య విధానంతో భూములు మధ్యతరగతి వారికి దూరం అవుతున్నాయి. పేద మధ్యతరగతి కుటుంబాలు రైతలు భూమిని ఆత్మగౌరవంగా భావిస్తారు. తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయదారులకు ఒక నానుడి ఉంది. వ్యవసాయం చేస్తే ముళ్ళు కర్ర కూడా మిగలదని పెద్దలు చెప్పే సామెతలు ఉన్నాయి. అయినా సరే అదే జీవనోపాధిగా ఇంట్లో వారందరూ కూడా అదే వ్యవసాయంపై జీవనం గడిపే వారు. మారుతున్న సమాజంలో ప్రతి ఒక కుటుంబాలు తమ తమ పిల్లలకు విద్యను బోధించాలని వారు చదువుల కోసం ఖర్చు చేస్తున్నా , మరోవైపు ఆడకూతుర్ల పెళ్లిలో వ్యయం ఖరీదు కావడంతో కట్నాలు కానుకల కోసం ఉన్న భూమిలో కొంత అమ్ముకొని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . రైతుకు ఏ కష్టం వచ్చినా భూమిని నమ్ముకుని బతుకుతున్నాడు . వస్తున్న అవసరాలకు భూమిని విక్రయించి రైతు మళ్లీ కూలీలుగా మారిపోతున్నారు . కారణాలు ఏవైనా తెలంగాణ ప్రాంత వాసులు భూములను అంచలంచెలుగా కోల్పోతున్నారు. మళ్లీ 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లి భూమిలేని రైతులుగా రైతు కూలీలుగా మిగిలిపోతున్నారు .

# మూఢ నమ్మకాలు విడనాడండి..

**దామరచర్ల-నవభూమి :**మనిషి మనుగడకు ఆహారపు అలవాట్లు ప్రధాన కారణమని, ఆహారపు అలవాట్లు మార్చుకుంటే ఆయుః ప్రమాణాన్ని పెంచుకొనే అవకాశం ఉందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి అన్నారు. దామరచర్ల మండలం లోని బొల్లిగుట్ట తండా గ్రామం లో ఉపాధి హామీ పనులు చేసే వారి వద్దకు శుక్రవారం వెళ్లి ఆరోగ్య విషయాలు చెబుతూ, ఉపాధి హామీ పనుల నాణ్యత పెంచాలని, వేసవి దృష్టిలో ఉంచుకొని వీలయినంత వరకు ఉదయం తొందరగా వెళ్లి పనులు చేసుకొని ఎండ సమయానికి ముగించుకోవాలని సూచించారు. అదే విధంగా పక్షవాతము, మూర్ఛలు, బీపీ, షుగర్ వ్యాధి ఉన్న నిరుపేదలకు మిర్యాలగూడ హెసింగ్ బోర్డు లోని నవ జ్యోతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ నందు ప్రముఖ నరాల వైద్యులు గోపాలం శివన్నారాయణ చే పరీక్షించి, రోగినుండి నెలకు 75 రూపాయలు, నాలుగు నెలలకు కలిపి 300 రూపాయలు నామమాత్రంగా తీసుకొని దాతల సహకారం తో 4 నెలలకు వారికి అవసరమయ్యే మందులు అందజేస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు పారెపల్లి సత్యనారాయణ రావు, పాధురి రమణా రెడ్డి మాట్లాడుతూ వంట నూనెల వాడకం ప్రతీ నెల బాగా పెరుగుతుందని, మార్కెట్ లో దొరికే నూనెలకన్నా, వేరు శనగలు నువ్వులు, కుసుమలు, కొబ్బరి వంటి వాటిని గానుగలలో ఆడించి తీసిన నూనెలు వాడాలని, వంటకు అల్యూమినియం పాత్రలు వాడినట్లయితే అవి కరిగి మనం తినే ఆహారం లోకి వెళ్లి ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉన్నందున స్టీలు, ఇనుప పాత్రలు వంటకు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూనేమూఢ నమ్మకాలను వదిలి వేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ గణేష్ మాట్లాడుతూ కృత్రిమ




శీతల పానీయాలు అయిన కూల్ డ్రింక్స్ ఎక్కువ కాలం నిల్వ ఉండటానికి, తియ్య ధనం కోసం దానిలో రసాయన పాదర్థాలు వాడుతున్నారని వాటిని తాగడం వలన అల్సర్ లు, కాలేయ సంభతిత రోగాలు వచ్చే అవకాశం ఉందని వాటిని త్రాగడం మానివేసి సహజ పానియాలు అయిన పళ్ళ రసాలు, మజ్జిగ, షర్బత్ వంటి వాటిని సేవించాలని, విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులలో రక్త పరీక్షలు చేయించుకొని తమ ఆధాయాన్ని ఆధా చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తించ బడిన జెనరిక్ మందులను వాడాలని, వాణిజ్య ప్రకటన లు చూసి మోసపోవద్దని, వేసవి కాలం దృష్ట్యా సాధ్యమైనంత వరకు ఎండ రాకముందే ఆరుబయట పనులు ముగించుకొని, వీలయినంత వరకు ఎక్కువ నీటిని తీసుకొని వడ దెబ్బ ప్రమాదానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి స్కూల్ అసిస్టెంట్ భైరం శేఖర్, పంచాయతీ కార్యదర్శి సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ లాలు ఉపాధి హామీ పథకం సేవకులు పాల్గొన్నారు.


## వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్

**భూపాలపల్లి-నవభూమి :**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ%ౌ% సమాచార, డిఆర్డీఏ, సంక్షేమ, అటవీ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అమరవీరుల స్థూపం, డా బిఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిధులు కూర్చోడానికి షామియానాలు, కుర్చీలు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యాన, ఆర్ అండ్ బి శాఖల అధికారులు స్టేజ్ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని, అత్యవసర వినియోగానికి జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారు లకు సూచించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అత్యవసర వైద్య కేంద్రం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశు ధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. వేడుకలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్డిఓ కార్యక్రమాలు ఆసాంతం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డిఓ రవి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి

**తాడ్వాయి-నవభూమి :**పెండింగ్లో ఉన్న రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, రాజీవ్ యువ వికాసానికి సంబంధించిన సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి దిగ్గి చిరంజీవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం ఊకే ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క బస్సు హామీ తప్ప ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు.అదేవిధంగా రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని, 12 వేలకు తగ్గించి ఆ డబ్బులు కూడా వేయకుండా దాటేయాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు ? ఇప్పటివరకు కేవలం 3 ఎకరాలు ఉన్న రైతులకు డబ్బులు పడ్డాయి కానీ మిగతా వారికి మాత్రం డబ్బులు పడలేదని, వ్యవసాయం చేస్తున్న రైతులకు పెట్టుబడులకు మాత్రమే పండించిన పంట సరిపోతుంది అని అన్నారు. ఇంకా అప్పుల మీద పడి, రైతు దిగజారాడని మండిపడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ రైతుబంధు డబ్బులు అయినా రైతులకు మిగిలేవని, ఇప్పుడు అప్పుల పాలై పోతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకం కింద సిబిల్ స్కోర్ పెట్టి అప్లికేషన్ పెట్టుకున్నా అందరి యువతి యువకుల కు అన్యాయం చేయాలని తెలిపారు.ఇది కేవలం పార్టీ ప్రచారం కోసమే తప్ప పేదవాళ్ళని అభివృద్ధి చేయడానికి కాదు అని అన్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కటింగ్ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

## వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వతంత్ర హెూదా కల్పించాలి



**వలిగొండ-నవభూమి :**మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు స్వతంత్ర హెూదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిప్యూటీ డెమో అధికారి అంజయ్య కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ప్రారంభించిన వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేటి వరకు గెజిటెడ్ హెూదా కల్పించలేకపోయారని దీంతో ఈ ఆసుపత్రికి వచ్చే రోగులుగాని, వివిధ సంతకాల కోసం వచ్చే ప్రజలు గాని వేములకొండ ఆసుపత్రి పై ఆధారపడవలసి వస్తుందని వెంటనే స్వతంత్ర హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా కేటాయించినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తున్నారని మరొక డాక్టర్ ను వలిగొండకు డిప్యూటేషన్ పై పంపించారన్నారు.గతంలో కూడా వేములకొండ, ఆత్మకూర్ కు ఇదే విధంగా డిప్యూటేషన్ లపై పంపించడం జరిగిందని పేరుకు మాత్రమే డాక్టర్లని వారిని వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పుతున్నారని వెంటనే డిప్యూటేషన్లను రద్దుచేసి వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్,సిహెచ్ఓ, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్వీపర్, నైట్ వాచ్ మెన్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయని వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి వెలువర్తి ఆసుపత్రి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కలుకూరి ముత్యాలు, వేముల అమరేందర్, నాయకులు వేముల నాగరాజు,మచ్చ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..

**భూపాలపల్లి-నవభూమి :**తెలంగాణ ఐటి, ఇండస్ట్రియల్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56 జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ%ౌ%.. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు.నాడు తెలంగాణ బిల్లును అసెంబ్లీలో మొట్టమొదటిసారి ప్రవేశపెట్టి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసినటువంటి మహెూన్నతమైన నాయకుడు శ్రీధర్ బాబు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఐటీ మంత్రిగా విదేశాల నుండి అనేకమైన పెట్టుబడులు తీసుకొస్తూ ఈ దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా నిలిచే విధంగా పనిచేస్తున్నారని అన్నారు.

# జూన్ 4న జిఎంపిఎస్ మండల సదస్సును జయప్రదం చేయండి



**భువనగిరి-నవభూమి :** జూన్ 4 వ తేదీన భువనగిరిలో నిర్వహించే గొర్రెల మేకల పెంపందర్ల సంఘం 4 మండల సదస్సు జయప్రదం చేయాలని జిఎంపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు దేవునూరి బాలయ్య, పాక జహంగీర్ కోరారు. శుక్రవారం మండలంలోని ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి, అనాజిపురం, నమాతుపల్లి గ్రామాలలో మండల సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించి , మాట్లాడారు. గొర్రెల మేకల పెంపందర్ల సంఘం 1995 సంవత్సరంలో ఏర్పాటు అయింది అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని గొర్రెల కాపరులను ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. జి ఎం పి ఎస్ పోరాటాల ఫలితంగానే జీవాలకు ఉచితంగా మందుల పంపిణీ, తుమ్మ మండ, ప్రభుత్వ భూములలో మేత మేపుకోవడానికి జీవో నెంబర్ 1016, 559 జీవోలను తీసుకువచ్చింది అన్నారు. గొర్రెల కాపులకు ఎక్స్గ్రేషియా కోసం 61 జీవోను తీసుకువచ్చిందని, ఎన్ సి డి సి రుణాలను సాధించి కాపర్లకు రుణాలు ఇప్పించినట్లు తెలిపారు. భవిష్యత్తులో గొర్రె కాపరులకు పెన్షన్లు , రుణమాఫీ అమలు, గొర్రెల పంపిణీ పథకం నగదు బదిలీ కోసం పోరాటం చేయనుందని తెలిపారు. పై సమస్యల పరిష్కారం కోసం జూన్ 4వ తేదీన భువనగిరిలో టీఎన్జీవో భ, తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే మండల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## సిపిఐ పట్టణ మూడో మహాసభలను జయప్రదం చేయండి




**రామకృష్ణాపూర్-నవభూమి :**జూన్1వ తేదీన నిర్వహించనున్న సీపీఐ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయాల లింగయ్య జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణపిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక సూపర్ బజర్ ఠాగూర్ స్టేడియం నుండి సివి రామన్ పాఠశాల వరకు మహా ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పట్టణం లోని 22 వార్డుల్లో శాఖల సమావేశాలు నిర్వహించామని అన్నారు.మహా సభలో నూతన కమిటీ లను ఎంపిక చేయడం ఎంపిక చేయడం జరుగుతుందని ఈ కమిటీ మూడు సంవత్సరాలు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి పౌలు,పెర్క సంపత్, పెండ్యాల కమలమ్మ, గాజుల మణెమ్మ, మరపెల్లి రవి,కుక్క దేవానంద్, గోడిసెల గురవయ్య, ఎగుడ మొండి, మాదాస్ శంకర్, షేకీర్,కొడగని సాంబయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:**సీఐటీయూ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం సీఐటీయూ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాసిపేట 1 గని పై పిట్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేసిన జెండాను సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు కార్మిక సంఘాల మధ్య ఐక్యత కొరకు 1970లో సిఐటియు మే 30న ఆవిర్భావించిందని అన్నారు.అనంతరం పలువురు కార్మికులు సీఐటీయూ యూనియన్ లో చేరిన సందర్భంగా యూనియన్ కండువా కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి,వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజర్ జడల ప్రవీణ్, పసునూటి శ్రీకాంత్, పిట్ సెక్రటరీ దెబ్బటి తిరుపతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ నాగవెల్లి శ్రీధర్, ఎన్నం ప్రశాంత్, సయ్యద్,అమీర్, తాజుద్దీన్,కాసిపేట 2 పిట్ సెక్రటరీలు బుద్దే సురేష్, ధనిశెట్టి సురేష్, హనుమంతు,గుల్ల బాలాజీ పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య



**వీపనగండ్ల, మే 31 నవభూమి :**ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ప్రజల వద్దకు వెళ్లి బడి బాట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, ప్రైవేటు విద్యారంగంలో భారమైన ఫీజులు వసూలు చేస్తున్నారని వీటినుంచి విముక్తి పొందాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చేత బోధన ఉంటుందని తెలిపారు .ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాగించాలంటే స్వచ్ఛందంగా తమ పిల్లలను పాఠశాలలో చేర్పించడానికి ప్రతి ఒక్కరి కృషి చేయాలని కోరారు.ఆయా ప్రభుత్వ పాఠశాలలో కొరవడిన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్య చూపెట్టాలని విద్యకు అధిక నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు పి. శ్రీనివాసులు, డి.రాధాకృష్ణ ఎం.బాలేశ్వర్,యం.కుర్మయ్య,యం.శరత్,డి.వెంకటేష్ డి.మురళి,మాజీ సర్పంచ్ పి.గంగిరెడ్డి, నక్క ఈశ్వర్, పాము రాజశేఖర్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి వివాహ ఆహ్వానం



**మెదక్ ప్రతినిధి నవభూమి:** మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కో కన్వీనర్ కండెల సాయిలు కుమారుడు సంపత్ వివాహం జూన్ 4న మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్ లో జరుగనుండగా ఈ వివాహానికి హాజరుకావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నివాసం కోకాపేటలో అదే విధంగా మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి నివాసం కొంపల్లిలో శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ కో కన్వీనర్ కండెల సాయిలు మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు.అయన వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్, పట్టణం పార్టీ కోకన్వీనర్లు గడ్డమీది కృష్ణ గౌడ్, లింగ రెడ్డి, నాయకులుప్రభురెడ్డి ,ఏనుగుల రాజు, భువన్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకంలో

# ఏడానికి 200 రోజుల పని దినాలు కల్పించాలి



**భువనగిరి-నవభూమి :**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని ఈ కుట్రలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడి చట్టాన్ని పరిరక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు.శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, చట్టపరి రక్షణ కోసం వందలాది మంది కార్మికులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం జిల్లా పరిపాలన అధికారి జగన్ కి వినతిపత్రం అందజేసి, ధర్నాలో మాట్లాడారు.దేశంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. నిధులు తగ్గించడం, పని దినాలు తగ్గించడం, జాబ్ కార్డులు ఇవ్వకపోవడం, కూలీ రేటు పెంచకపోవడం, చట్టంలో ఉన్న వాటిని అమలు చేయకుండా మౌలిక వసతులను తగ్గించడం మోడీ ప్రభుత్వం నిత్యము కొనసాగిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ పనులకు పోతే డబ్బులు రావని భయాన్ని కార్మికులలో సృష్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించి పేదలకు, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీలో పనిచేస్తున్న బార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి విధిగా అందించాలని కోరారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, 2025 జనవరి నుండి బందు చేసిన (నిలుపుదల చేసిన) నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి, జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను, ఖాళీగా ఉన్న ఏ.పి.ఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కొనసాగిస్తామని నర్సింహ పాలకులను హెచరించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇప్పటికైనా సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని అన్నారు. కార్మికులు చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని, అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసిన 10,517 మందికి వెంటనే డబ్బులు ఇవ్వాలని, 20 గుంటల లోపు భూమి ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసి 12 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు ఉధృతంగా పోరాటాల నిర్వాహణకు సిద్ధం కావాలని యాదగిరి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి, గుంటోజు శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కూకుట్ల చొక్కా కుమారి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జెరాములు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ పాల్గొని మాట్లాడగా. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి, సిలివేరి ఎల్లయ్య, దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, మెతుకు అంజయ్య, మానె సాలయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, వల్లంబట్ల శ్రీనివాసరావు, చింతకాయల నర్సింహ, గాడి శ్రీనివాస్ తో పాటు జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, జంగయ్య, పబ్బోజు రాధమ్మ , రామలీల, యాదమ్మ, లక్ష్మమ్మ, అనురాధ, పద్మ, బుచ్చమ్మ, సరూప లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి: పోలం రాజేందర్



**భూపాలపల్లి-నవభూమి :**ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ%జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించి పేదలకు, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలన్నారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి విధిగా అందించాలన్నారు.పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలన్నారు. 2025 జనవరి నుండి బందు చేసిన (నిలుపుదల చేసిన) నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇవ్వాలని, జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఏపీఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని, సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలన్నారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి జీతాలు పెంచాలన్నారు. వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలను, అర్హత కలిగిన వారికి ఎఫ్ఏలు గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఉచిత వైద్యంతోపాటు, పనిచేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కూలీలకు పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసిన 10,517 మందికి వెంటనే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 గుంటల లోపు భూమి ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసి 12 వేల రూపాయలు ఇవ్వాలని, జిల్లాలో ఉపాధి కూలీలకు మెరుగైన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు శంకర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెలిశెట్టి రాజయ్య, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగల విజయలక్ష్మి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు బందు సుజాత, నాయకులు మల్లయ్య, స్వాతి, కవిత, గోమతి, కవిత, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం మేరకే బస్టాండ్ ఏర్పాటు

◆ వృద్ధులు,పిల్లలు,మహిళలు,వికలాంగులకుసేద తీరడానికి ఎంతో ఉపయోగం ◆ పాలకుర్తి సబ్ ఇన్స్పెక్టర్ -2 లింగారెడ్డి



**పాలకుర్తి నవభూమి మే 30** :మండల ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం మేరకే నియోజక వర్గ కేంద్రమైన పాలకుర్తిఆర్టీసీ బస్టాండ్ను ఏర్పాటు చేయడం జరిగిందని, జనగామ నుంచి పాలకుర్తి వయా తొర్రూరు వరకు, పాలకుర్తి నుంచిసూర్యాపేట వరకు ఆర్టీసీ డిపో మేనేజర్లు, ఆర్ఎం ప్రత్యేక శ్రద్ధను కనబరచి నూతన బస్ సర్వీసులను ప్రారంభించాలని సబ్ ఇన్స్పెక్టర్-2లింగారెడ్డితెలిపారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ, గత37యేండ్ల నుంచి పాలకుర్తి ప్రాంతం నుంచి దూర ప్రాంతాలకుప్రయాణరాకపోకలుబస్టాండులో ఆర్టీసీ బస్లను నిలవక పోవడంతో అనేక ఇబ్బందులను ప్రయాణికులు ప్రజలు ఎదుర్కొనే వారనితెలిపారు.వారిసౌకర్యార్థం మేరకు బస్టాండ్ వద్ద బస్లను నిలచి పోయే విధంగా ప్రయాణికులు ప్రయాణించ దానికి,ఇక్కడ మూత్రశాలలు ,మరుగుదొడ్లు,కూర్చొవడానికి బే%శీ%చిలు,కరెంట్ను ,ప్యాన్లు ,త్రాగడానికి మంచి నీరు,బస్టాండ్ అవరణలో అందుబాటులో ఉండేవిధంగా ఆటోరిక్షాలు క్రమబద్ధంగా ఏర్పాటు తదితర సౌకర్యాలతో ఇప్పుడుఎంతో ఉపయోగ%శీ%గా ఉన్నదన్నారు.అదేవిధంగా త్వరలో బస్టాండ్ చుట్టూ ప్రాంతమంతాధూళిదుమ్ములేకుండా ని ని రో డ్ల ను ని ర్మి స్తా మ న్నా రు. ప్ర య ాణి కు లు ఎ లాం టి ఇబ్బందులూలేకుండాకలుగకుండా ఎప్పటికీ పోలీస్ య%శీ%త్రాంగం అంతాప్రయాణికులకు అందుబాటులో అండగాఉంటామని తెలిపారు.అదేవిధంగాపాలకుర్తి నుంచి జనగామ వరకు ప్రతిరోజూ బస్ సర్వీస్ ఒక గంట వరకు లేక పోవడంతోరాకపోకలతో అనేక ఇబ్బంద ులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం మేరకు అదనంగా ప్రతిఅరగంటకోక బస్ వసతి సర్వీస్ ఏర్పాటు చేయాలని.జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్నుకోరారు.అదేవిధంగా పాలకుర్తి నుంచి తొర్రూరు డిపోకు వెళ్లాలంటే బస్ సర్వీస్ లేకపోవడంతో అనేక ఇబ్బందులనుప్రయాణికులు ఎదుర్కొంటున్నారని దాంతోప్రతి ఆరు నూతన బస్ సర్వీస్లను ఏర్పాటు చేయాలన్నారు,దాంతో పాటుతొర్రూరు డిపో నుంచి పాలకుర్తి వయా జనగామ డిపో వరకు ప్రతి రోజూన ఆరు నూతన బస్ సర్వీసులను ఆయా డిపో మేనేజర్లు తప్పని సరిగా ప్రయాణికులకు ఎలాంటిఇబ్బందులు లేకుండా ఏర్పాటుచేయాలని కోరారు.అదేవిధ%శీ%గా పాలకుర్తి నుంచి సూర్యాపేట డిపో వరకు మేనేజర్లునూతనఆరుబస్సర్వీసులు ఏర్పాటు. చేయాలన్నారు. ప్రయాణికులకు ఎలాంటి అవకతవకలు ఇబ్బందులు కలిగితే పోలీస్ స్టేషన్ను సంప్రదించగలరని సబ్ ఇన్ స్పెక్టర్ లింగారెడ్డి తెలిపారు ఈకార్యక్రమంలో ఆర్టీసీ బస్ కంట్రోలర్ సత్యనారాయణ,పోలీస్ రైటర్ యాకయ్య ,ప్రయాణికులు,ఆటో రిక్షా డ్రైవర్లు ,పాల్గొన్నారు.

## పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలి



**సూర్యాపేట-నవభూమి :**సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎస్ జే ఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రసంగించిన అనంతరం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు నిలువ నీడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు పక్కా భవనం లేక చెట్ల కింద ప్రైవేటు భవనాల కింద టీ స్టాల్ వద్ద హొటల్లో గడపాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.అందరికీ అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలతో కూడిన పక్క భవనాన్ని 500 గజాల స్థలాన్ని కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉంటే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పక్క జనరల్ ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో నిరాహార దీక్ష చేపడుతానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైన సంగతి రాజకీయ నాయకులు ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు అధికారులు మర్చిపోవద్దన్నారు. అదేవిధంగా సూర్యాపేటలో ఉన్న అన్ని యూనియన్ల జర్నలిస్టులు అంతరంగిక సమస్యలన్నీ పక్కన పెట్టి జర్నలిస్టు భవనాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## రాజీవ్ వికాస్ పథకానికి రుణ పరిమితి ఎక్కువ సబ్సిడీ తక్కువ ఉన్న మొగ్గిన దరఖాస్తుదారులు

**మిర్యాలగూడ నవభూమి, మే 30:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఆర్థిక పురోగతికై ఉద్దేశించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లు ఆయా కులాల వారికి రూ.50,000లు, లక్ష రూపాయల లోపు రుణాలకు దరఖాస్తులు తక్కువ రాగా, లక్ష నుండి 2లక్షల, 2 లక్షల నుండి 4లక్షల లోపు రుణాలకు దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని విశ్వసనీయ సమాచారం. పథకంకు మండల, మున్సిపల్ అధికారులు దరఖాస్తులు ఆహ్వానించగా రూ50,000లల రుణానికి వంద శాతం సబ్సిడీ, లక్ష రూపాయలకు వంద శాతం సబ్సిడీ, లక్ష రూపాయల నుండి 2లక్షల రూపాయలకు 80 శాతం సబ్సిడీ, 20 శాతం బ్యాంకు రుణం, 2 లక్షల నుండి 4 లక్షల రూపాయల వరకు 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు ఋణం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 50,000 రూపాయల నుండి లక్ష రూపాయల వరకు వరకు రుణాల కోసం ఒక్కో మండలం, మున్సిపాలిటీలో 400 నుండి 500 వరకు దరఖాస్తు దారులకు అర్హతను బట్టి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించగా పది శాతమే సుమారు 45 నుండి మంది దరఖాస్తు చేసుకున్నారు. అదే సబ్సిడీ తక్కువ 70 నుండి 80 శాతమున్న 2 లక్షల, 4లక్షల రుణాలకు అత్యధిక మంది దరఖాస్తు చేసుకున్నారు. మండలాలకు, మున్సిపాలిటీలకు కేటాయించిన లక్ష్యానికి మించి దరఖాస్తులు వచ్చాయని తెలిసింది. వంద శాతం సబ్సిడీ ఉన్న రుణ పరిమితి తక్కువ, సబ్సిడీ తక్కువ ఉన్న ఋణ పరిమితి ఎక్కువగా ఉండటం ఎక్కువ రుణంపై శ్రద్ధ చూపడం దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా వచ్చాయి. వాటికి అర్హులను గుర్తించే ప్రజాప్రతినిధి చేతిలో ఉన్నట్టు తెలిసింది.

## పన్నెండు మంది పేకాట రాయుళ్ళ అరెస్టు

**మిర్యాలగూడ నవభూమి మే 30:-**మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామశివారులోని స్థలములో శుక్రవారం సాయంత్రం కొంత మంది పేకాట అడుతున్నారనే సమాచారముపై దాడి చేసి మిర్యాలగూడ కు చెందిన 12మందిని పట్టుకొని వారి నుండి రూ.54,000లు, 104 ప్లేయింగ్ కార్డులు, 12 సెల్ ఫోన్లు , 9 మోటార్ సైకిల్ లను, 9 చైర్ లు, ఒక టేబుల్, గ్రౌండ్ షీట్ ను స్వాదీన పర్చుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశామని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## ఫక్కీర్ గడ్డలో బొడ్రాయి ప్రతిష్టాపన

**భూపాలపల్లి- నవభూమి :**భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు శివారు పక్కీరుగడ్డలో బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ ప్రతిష్టాపన కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. బుధవారం నుండి శనివారం వరకు జరిగే కార్యక్రమాలకు చలువ పందిళ్లు, హెూమ గుండాల ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడు రోజులపాటు కన్నుల పండువగా నిర్వహించేందుకు నిర్వాహకులు అత్యంత వైభవంగా ఏర్పాట్లు పూర్తి చేయగా శుక్రవారం ఉత్సవాలు కొనసాగాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు ఫకీర్ గడ్డ, ఆకుదారివాడ, కాకతీయ కాలనీ, శ్యామగడ్డ గ్రామాల ప్రజలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ,భూవనేశ్వరుడు (బొడ్రాయి), పోష మ్మశిలవిగ్రహ యంత్ర పునఃప్రతిష్టాన కార్యక్రమం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మహిళలు మంగళహారతులతో తరలివచ్చి బాలహ నుమాన్, యాగశాల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ కమిటీ సభ్యులు బుర్ర కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ%ొ% దేవతామూర్తుల వేశాధారణలో ఊరేగింపు నిర్వహించామని తెలిపారు. కుంకుమార్చన, హెూమములు జరిగాయనీ అన్నారు. 31న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకు 25 సంవత్సరాల క్రితం కర్రలతో చేసిన విగ్రహాలను ప్రతిష్టించగా, యధాస్థానంలో శిలా విగ్రహాలను తిరిగి పునః ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు వేడుకల్లో భాగంగా అసుకొల్ల సాంబయ్య బృందం శివుడు, వినాయకుడు, కామాక్షి,కాళిక దేవి,పార్వతి, గంగ, నరసింహస్వామి, ఆంజనేయ స్వామి, సాయిబాబా వేశాదారణలతో భక్తిభావం పెంపొందించేలా నిర్వహించిన ఊరేగింపు అందర్ని ఆకట్టుకుందన్నారు. ప్రతిష్టాపన కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టలు, దిష్టికుంభం, అమృత స్నానం, శాంతి కళ్యాణం, బ్రాహ్మణ ఆశీర్వచనం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.